
# 93లక్షల గృహాలకు డిజిటల్ కనెక్టివిటీ



హైదరాబాద్,:/ఫిబ్రవరి 12(జర్నలిస్ట్ వార్త): రాష్ట్రంలోని 93 లక్షల గృహాలను డిజిటల్ కనెక్టివిటీ పరిధిలోకి తీసుకురానున్నట్టు ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. టీ ఫైబర్ ద్వారా ప్రతి ఇంటికి ఇంటర్నెట్ సౌకర్యం కల్పించే బృహత్తర కార్యక్రమాన్ని రాష్ట్రంలో ప్రారంభించినట్టు బుధవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో తనను కలిసిన ప్రపంచబ్యాంకు ప్రతినిధి బృందానికి వివరించారు. పైలట్ ప్రాజెక్టు కింద డిజిటలైజేషన్ చేపట్టిన నాలుగు గ్రామాలను ఈ బృందం సందర్శించి తమ అనుభవాలను మంత్రితో పంచుకుంది. హాజిపల్లి (రంగారెడ్డి జిల్లా), మద్దూర్ (నారాయణ్ పేట),సంగుపేట (సంగారెడ్డి), అడవి శ్రీరాంపూర్ (పెద్దపల్లి) గ్రామాల్లో ఇంటర్నెట్ కనెక్టివిటీ వల్ల స్థానికులకు కలిగిన ప్రయోజనాలను ప్రత్యక్షంగా తెలుసుకున్నట్టు వైజంతీ దేశాయ్, కింబర్లీ జాన్స్ ఆధ్వర్యంలోని ప్రపంచబ్యాంకు ప్రతినిధి బృందం వెల్లడించింది. మరో మూడేళ్లలో రాష్ట్రంలోని అన్ని గ్రామాలకు కనెక్టివిటీ విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు శ్రీధర్ బాబు వారికి తెలిపారు. రాష్ట్రంలో ఇప్పటికే 32 వేల కిమీ పొడవున ఫైబర్ ఆప్టిక్ కేబుల్ ను ఏర్పాటు చేసినట్టు వివరించారు. సమావేశంలో ఐటీ శాఖ డిప్యూటీ సెక్రటరీ భవేశ్ మిశ్రా, టీ ఫైబర్ ఎండీ వేణు ప్రసాద్, ప్రపంచబ్యాంకు ప్రతినిధులు ఇషిరా మెహతా, అరుణ్ శర్మ, స్యూ సంజ్ ఎంగ్ పాల్గొన్నారు.

# ఎస్సారెస్పీ కెనాల్ లో గుర్తుతెలియని మృతదేహం లభ్యం

## - మృతదేహాన్ని వెలికి తీసి కేసు నమోదు చేసిన పర్వతగిరి ఎస్సై



పర్వతగిరి/ఫిబ్రవరి 12(జర్నలిస్ట్ వార్త): పర్వతగిరి మండలం తీగరాజు పల్లె సమీపంలోని ఎస్సారెస్పీ కెనాల్ లో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైన ఘటన చోటు చేసుకుంది. బుధవారం పర్వతగిరి ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం కెనాల్ లో మృతదేహం కనిపిస్తుందని స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు సంఘటనా స్థలానికి చేరుకున్నట్లు తెలిపారు. నీటిలో తేలియాడుతున్న మృతదేహాన్ని వెలికి తీసి. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. అనుమానస్పద స్థితిలో ఉన్న మృతదేహాన్ని ఎవరైనా గుర్తించినట్లయితే పర్వతగిరి పోలీస్ స్టేషన్ 8712685242, 8712685028 నెంబర్లని సంప్రదించాలని సూచించారు.

# యశస్వి హాస్పటల్ ప్రారంభించిన ఎమ్మెల్యేలు

## - స్వాగతించి, ఆహ్వానించిన హాస్పిటల్ యాజమాన్యం





హనుమకొండ/ఫిబ్రవరి 12(జర్నలిస్ట్ వార్త): హనుమకొండ భీమారం సమీపంలో యశస్వి హాస్పటల్ ప్రారంభోత్సవం ఏర్పాటు చేశారు. బుదవారం హాస్పిటల్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రారంభోత్సవానికి హాజరైన ఎమ్మెల్యేలకు హాస్పిటల్ యాజమాన్యం డాక్టర్స్ చైతన్య - పృధ్వీరాజ్ పుష్పగుచ్చం అందజేశారు. అనంతరం ఎమ్మెల్యేలు హాస్పిటల్ ప్రారంభించి, హాస్పిటల్ యాజమాన్యానికి, డాక్టర్స్ కి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐపిపి నాయకులు పులి అనిల్ కుమార్, కార్పొరేటర్లు సిరంగి సునీల్, జక్కుల రజిత, 56వ, డివిజన్ అధ్యక్షులు కొంక హరిబాబు, కాంగ్రెస్ నాయకులు మన్నే బాబు రావు, గడ్డం శివరాం ప్రసాద్, జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ గడ్డం వరుణ్, చల్ల సుమంత్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# చిన్నారిని ఆశీర్వదించిన మాజీ మంత్రి



రాయపర్తి/ఫిబ్రవరి12 **జర్నలిస్ట్ జర్నీ న్యూస్ :** మండలంలోని పెరికేడ్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు నిమ్మల కుమార్ కూతురు రవళిక నూతన వస్త్ర ఫల పుష్పలంకరణ మహోత్సవ కార్యక్రమం లో బుధవారం మాజీ మంత్రి, పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమం లో మండల నాయకులు రంగు కుమార్ గౌడ్,పూస మధు,చిన్నాల రాజబాబు, జాజు నాయక్,బాశ బోయిన సుధాకర్, కుల్ల వెంకన్న, చందు రాము, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం

## పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఇన్చార్జ్ ఝాన్సీ రెడ్డి





రాయపర్తి/ ఫిబ్రవరి 12(జర్నలిస్ట్ వార్త): మండలంలోని వెంకటేశ్వర పల్లి గ్రామంలోనీ స్వయంవ్యక్త శ్రీ వేంకటేశ్వర స్వామి వార్షిక అధ్యయన బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం నిర్వహించిన శ్రీవారి తిరుకళ్యాణంలో పాలకుర్తి ఎమ్మెల్యే మామీడా ల యశస్వినీ రెడ్డి,నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సి రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రజలు ఆమెకు మేళ తాళాలు మంగళ వాయిద్యాలతో బాణసంచా కాల్చి కోలాటల తో ఘనంగా ఏదురేగి ఆహ్వానం పలికారు. పూజార్లు ఆలయ మర్యాదలతో పూర్ణకుంభ%శీ%తో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి



ప్రత్యేక పూజలు చేశారు.ప్రముఖ వైష్ణవ మందిరంలో కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీవేంకటేశ్వరుడి, దివ్య పరిణయ(తిరు కళ్యాణోత్సవం తలంబ్రాలు )వేడుక కన్నుల పండుగగా అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హమ్యా నాయక్, మండల అధ్యక్షుడు ఈదుల కంటి రవీందర్ రెడ్డి, మాజీ టీపీసీసీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి,వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ కృష్ణారెడ్డి, పాలకుర్తి దేవస్థాన చైర్మన్ కృష్ణమాచారి, ఆకుల సురేందర్ రావు, డైరెక్టర్ మహేందర్ రెడ్డి, మండల నాయకులు మాచర్ల ప్రభాకర్, రెంటాల గోవర్ధన్ రెడ్డి,నంగునూరి అశోక్,ముద్రపోయిన వెంకటేశ్వర్లు, ఎండి నయీమ్, ఎండి ఉస్మాన్,గారే బిక్షపతి,తదితరులు పాల్గొన్నారు.

# సుదీర్ రెడ్డి నీ సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



రాయపర్తి/ఫిబ్రవరి12 **జర్నలిస్ట్ జర్నీ న్యూస్ :** బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ టిపిసిసి కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి బుధవారం మండల కేంద్రంలోని ఆయన నివాసంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,యాదవ సంఘం సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు కోతి వీరన్న, రాయపర్తి గ్రామ యాదవ సంఘం ఉపాధ్యక్షులు నాగుల రాంబాబు, యాదవ సంఘం మాజీ అధ్యక్షులు బక్కతట్ల సాయిలు, కసరబోయిన శ్రీనివాస్,ఉడుత రాజు, చందు రవి,కుంట కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు





వర్ధన్నపేటఫిబ్రవరి12 **జర్నలిస్ట్ జర్నీ న్యూస్ :** వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు బుధవారం నియోజకవర్గ పరిధిలో బాధిత కుటుంబాలను సందర్శించారు. హాసన్ పర్తి మండలంలోని మడిపల్లి గ్రామానికి చెందిన లాయర్ చిర్ర ప్రవీణ్ అనారోగ్యంతో మృతి చెందారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 65వ డివిజన్ పరిధిలోని దేవన్నపేట గ్రామానికి చెందిన కేసోజు ప్రకాష్ అనారోగ్యంతో మృతి చెందారు. ఈ సందర్భంగా సమాచారం తెలుసుకున్న వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు సంఘటన స్థలాలకి చేరుకుని మృతుల భౌతిక దేహానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. వారి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి వ్యక్తపరిచారు.వారి వెంట ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఎస్సీసెల్ జిల్లా నూతన అధ్యక్షుని నియామకం

## - నియామకపత్రం అందజేసిన వర్ధన్నపేట ఎమ్మెల్యే



వరంగల్/ఫిబ్రవరి 12(జర్నలిస్ట్ వార్త): కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసిన కార్యకర్తలకు గుర్తింపు దక్కుతుందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు నిరూపించారు. బుధవారం వర్ధన్నపేట మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన కార్యకర్త తూల్ల రవి ని వరంగల్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులుగా నియమిస్తూ, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు నియమిస్తూ, నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షులుగా ఇచ్చిన బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తూ, పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని కోరుతూ రవి ని శాలువాతో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పార్టీలో కీలకంగా పనిచేస్తున్న కార్యకర్తలను గుర్తిస్తూ మండల, నియోజకవర్గ, జిల్లాస్థాయిలో బాధ్యతలను కల్పిస్తున్న ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు కి వర్ధన్నపేట నాయకులు, కార్యకర్తలు కృతజ్ఞతలు తెలిపారు.

**ఇచ్చిన బాధ్యతలకు కృతజ్ఞుణ్ణి :**

ఊహ తెలిసిన దగ్గర నుంచి కాంగ్రెస్ పార్టీలోనే కార్యకర్తగా పనిచేస్తున్న తనను గుర్తించి వరంగల్ జిల్లా స్థాయిలో బాధ్యతలు ఇచ్చిన కారణంగా పార్టీకి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు కి కృతజ్ఞుడిగా పార్టీ బలోపేతం కోసం తమ వంతుగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల గ్రామస్థాయి నాయకులు కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దైవారాధన తోనే మానసిక ప్రశాంతత



రాయపర్తి/ ఫిబ్రవరి12 (జర్నలిస్ట్ వార్త): దైవారాధనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. బుధవారం మండలంలోని వెంకటేశ్వర పల్లి గ్రామంలోని స్వయంవక్త శ్రీ వెంకటేశ్వర స్వామి తిరు కళ్యాణ మహోత్సవంలో ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డితో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దైవారాధన తోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని,ప్రతి ఒక్కరు దైవభక్తిని కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు జినుగు అనిమిరెడ్డి, రంగు కుమార్ గౌడ్, పూస మధు, లేతకుల రంగారెడ్డి, లేతాకుల మధుకర్ రెడ్డి, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ప్రతినిధి సురేందర్ రాథోడ్, నలమాస సారయ్య, భూక్య జగన్, గజవెల్లి ప్రసాద్,బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

